కథ

# దూరపు కొండలు

'అమ్మాయి సుశీలా! ఒక కప్పు కాఫీ ఇవ్వమ్మా''

''ఒక్క నిమిషం మామయ్యగారూ''

''తలనొప్పిగా వుంది. ఒక కప్పు కాఫీ తాగితే నొప్పి తగ్గుతుంది. తొందరగా పెట్టిస్తే తాగుతాను''

''అలాగే ఒక్క నిమిషం''

గ్యాస్ స్టౌ మీద ఒక పొయ్యి మీద కుక్కర్‌లో అన్నం, పప్పు ఉడుకుతున్నాయి. రెండో పొయ్యిమీద సుశీల పూరీలు చేస్తోంది.

''పోనీ హోటల్‌కి వెళ్లి తాగిరానా?'' రామమూర్తిగారు అడిగారు.

బండరాళ్లనైనా గులకరాళ్ళుగా మార్చగల పట్టుదల రామ్మూర్తిగారిది. సుశీల పూరీలు వేయిస్తున్న బూర్లెమూకుడిని స్టౌమీద నుంచి దింపి మామగారికి కాఫీ పెట్టి ఇచ్చింది. పిల్లలకీ, భర్తకీ పూరీలు చేసి, అత్తమామలకి చపాతీలు చేసింది. అందరి టిఫిన్లూ, కారియర్లు సర్దడాలూ అయ్యేసరికి పదిగంటలైంది. పనిమనిషి వచ్చి గిన్నెలు తోమి, బట్టలుతికి, ఇల్లు తుడిచేసరికి గడియారం పన్నెండు కొట్టింది. సుశీల ఇంక కాసేపు పడుకుందాం అనుకునేసరికి అత్తగారు భానుమతి ''అమ్మాయ్ సుశీలా, ఆకలేస్తోంది. అన్నం పెట్టమ్మా'' అంది.

సుశీల ''మామయ్యా మీరూ రండి వడ్డించేస్తాను'' అంది.

''నాకు ఇంకా ఆకలిగా లేదమ్మా, మీ అత్తగారికి వడ్డించెయ్యి''

సుశీల అత్తగారికి అన్నం పెట్టింది. ఆవిడ మజ్జిగ కలుపుకుంటూ ఉండగా మామగారు ''ఆకలేస్తోంది, నాకు వడ్డించెయ్యి'' అన్నారు.

సుశీల విసుక్కుంది. పదినిమిషాల ముందు ఆకలి లేదన్న మనిషికి అంతలోనే ఆకలేస్తుందా? ఇద్దరూ ఒకసారి తింటే తనకు హాయిగా వుంటుంది కదా. ఇప్పుడు పులుసు, చారు, నెయ్యి అన్నీ మళ్లీ వెచ్చబెట్టి వెయ్యాలి. తనేమన్నా అంటే అరిచి గొడవ చేస్తారు. మెల్లిగా భర్త చేత చెప్పించాలి.

★★★

మర్నాడు ఆదివారం. సుశీల ఒంటిగంటకి అందర్నీ భోజనాలకి పిలిచింది. పిల్లలూ, భర్త ప్రసాద్ వచ్చి కూర్చున్నారు. భానుమతీ, రామమూర్తిగారూ టీవీ చూస్తున్నారు.

''మేం తర్వాత తింటాములే అమ్మాయి, మీరు తినెయ్యండి''

''అమ్మా, మీరూ వచ్చెయ్యండి. అందరం కల్సి తిందాం'' అన్నాడు ప్రసాద్.

''మంచి ప్రోగ్రాం వస్తోంది. మేం తర్వాత తింటాము''

''అందరం ఒక్కసారి తినేస్తే సుశీలకి వెసులుబాటుగా వుంటుంది. మాకోసారీ, మళ్లీ మీకోసారీ వడ్డించమంటే తనకి కష్టం కదా. అందునా మీ ఇద్దరైనా ఒకసారి తినరు. వండి, వడ్డించే వారి కష్టాన్ని గుర్తించకపోతే ఎలా?''

భానుమతి కళ్ళు తుడుచుకుంటూ, ముక్కు చీదుతూ దండకం మొదలెట్టింది.

''నేను మాత్రం వండి వడ్డించ లేదా? ఎవరికి కావాల్సినవి వాళ్ళకి పెట్టలేదా? నీకు స్వీట్స్ ఇష్టమని ఎప్పుడూ స్వీట్స్ చేసిపెట్టేదాన్ని కదా. నువ్వు హాస్టల్లో వుండి చదువుకుంటున్నప్పుడు కూడా ఆదివారం ఇంటికి వచ్చేసరికి స్వీట్లు చేసి ఉంచేదాన్ని. ఏదో పిల్లలు పెద్దవాళ్ళయ్యారు, ఇప్పటికైనా సుఖపడదామనుకున్నాను. కోడలు ఎప్పుడు పెడితే అప్పుడు తినాలి అంతే!''

''ఎంత కష్టపడి చదివించాను. పొద్దుటా, సాయంత్రాలూ ట్యూషన్లు చెప్పి డబ్బు సంపాదించి, హాస్టల్లో వుంచి చదివించాను ఎందుకని? వృద్ధాప్యంలో ఆదుకుంటారనే కదా!''

''ఇప్పుడు మీకేం తక్కువ చేస్తున్నాం నాన్నా. కాస్త టైంకి భోంచెయ్యమంటే ఇంత రాద్ధాంతమా?''

''అవునురా! నేను మాట్లాడితేనే రాద్ధాంతమైపోయింది. మమ్మల్ని చిన్నవాడి దగ్గరకు పంపించెయ్యి. మీకు బరువైపోయాం''

''మీకు తమ్ముడి దగ్గరకు వెళ్ళాలనుకుంటే కొన్నాళ్ళు వెళ్లి వుండండి. కానీ తల్లిదండ్రుల బాధ్యత ఎప్పుడూ పెద్దకొడుకుదే. మీకు ఎప్పుడు రావాలనిపిస్తే అప్పుడు వచ్చెయ్యండి''

★★★

''భోజనానికి రండి అత్తయ్యా. మామయ్యా మీరూ రండి'' అంది చిన్నకోడలు కళ.

''ఇంకా రైలుదిగి గంటైనా కాలేదు. అప్పుడే భోజనమంటే ఎలాగమ్మా. కాసేపు ఆగి తింటాములే''

''అమ్మా, ఇద్దరూ పెద్దవాళ్ళవుతున్నారు. భోజనం, నిద్రా వేళకి ఉంటేనే మంచిది. మీకేమిటి మాకైనా అన్నీ వేళప్రకారం ఉంటేనే మంచిది. అందుకే ఉదయం కాఫీ ఆరుగంటలకి, టిఫిను ఎనిమిదిన్నరకి, మధ్యాహ్నం భోజనం పన్నెండున్నరకి, సాయంత్రం కాఫీ నాలుగున్నరకి, రాత్రి భోజనం ఎనిమిదిగంటలకి అని నేను ఇంట్లో నియమం పెట్టాను. పిల్లలకైనా, నాకైనా, కళకైనా అదే రూలు. అన్నీ వేళకి జరగాలి'' అన్నాడు చిన్నకొడుకు శేఖర్.

''మధ్యలో ఆకలేస్తే'' అడిగారు రామ్మూర్తిగారు.

''ఒక్కసారి కళ వండినవి తిని చూడండి. హాయిగా కడుపునిండా తింటే మధ్యలో ఆకలి వెయ్యమన్నా వెయ్యదు. అంతగా ఆకలివేస్తే ఇంట్లో మజ్జిగ ఎప్పుడూ వుంటుంది. ఒక గ్లాసు తాగొచ్చు''

శేఖర్ చెప్పింది నిజమే. కళ చాలా బాగా వండుతుంది. అయితే వడ్డన మాత్రం టైం ప్రకారమే. సుష్టుగా భోంచేసి, హాయిగా నిద్రపోయారు రామ్మూర్తి దంపతులు. సాయంత్రం లేచి కోడలిచ్చిన కాఫీతాగి, టీవీ ఆన్ చేశారు రామ్మూర్తిగారు. భానుమతి కూడా వచ్చి భర్తపక్కన కూర్చుని టీవీ చూడసాగింది. శేఖర్ పిల్లలిద్దరూ హోంవర్కు చేసుకుంటున్నారు. కళ వంటింట్లో పని చూసుకుంటోంది.

ఇంట్లో అడుగుపెడుతూనే టీవీ ఆపేశాడు శేఖర్.

''అదేమిట్రా ప్రోగ్రామ్ బాగుంది''

''పిల్లలు హోంవర్కు చేసుకుంటుంటే మీరు టీవీ పెడితే ఎలా నాన్నా. వాళ్ళ హోంవర్కు అయ్యేదాకా టీవీ పెట్టొద్దు. హోంవర్కు అయ్యాక కూడా డిస్కవరీ వంటి ఛానల్స్‌కానీ, క్విజ్ ప్రోగ్రాంలు కానీ పెట్టుకుని అందరం చూద్దాం. పొద్దుట తొమ్మిదిన్నరనుంచీ పన్నెండున్నర దాకా మీ ఇష్టమైన ప్రోగ్రాం ఏదైనా చూసుకోండి. ఒంటిగంటన్నర నుంచి నాలుగు దాకా కళ తనకిష్టమైన ప్రోగ్రాంలు చూస్తుంది. అవి మీకు నచ్చితే మీరూ చూడచ్చు. డిసిప్లిన్ లేకపోతే ఎవరూ లైఫ్‌లో పైకిరారు''

రోజులు గడిచిన కొద్దీ రామ్మూర్తి, భానుమతి దంపతులకి అసంతృప్తి పెరిగిపోయింది.

''ఎంతకష్టపడి పెంచి పె చేశాం వీళ్ళి ద్దరినీ. ఊరికినే అన్నారా అడ్డాలనాడు బిడ్డలుకానీ గడ్డాలనాడు బిడ్డ ు కాదని''

''శేఖర్ అస్తమానం సిప్లిన్ అని అంటాడుకానీ, వాడికి ి డీ పెళ్ళాం పిల్లలు మనకోసం కష్టపడక ాడదని మన సులో వుంది. మనకి టైంకి ంత ముద్దప డేస్తే చాలనుకుంటున్నాడు'

''కళ వంట మాత్రం చాలాబాగా చేస్తుందిలే. మరీ ఏ-క్లాసు ు లులో వున్న ట్లుంది. తంచనుగా న్నిపనులూ చెయ్యాలి. కాసేపైనా విశ్రాం తిలేదు. పెద్ద వాడే నయం. ఏదో ఒకసా రి అరిచినా తర్వాత మనకి నచ్చినట్లు చే ుకోవచ్చు''

''పోనీ వాడి దగ్గరకు వె ాామా?''

''ఏ మొహం పెట్టుక ి వెడతాం. మనకా డబ్బుకి లోటులేదు హాయిగా ఏ వృద్ధుల ఆశ్రమంలోనో చేరిపోదాం. డబ్బిస్తే అన్ని సదుపాయాల ా చేసే ఆశ్ర మాలు ఉన్నాయిట కదా ఏదో ఒక దాంట్లో చేరిపోదాం''

★★★



రామ్మూర్తి దంపతుల ఆశ్రమాల గురించి వాకబు చేశారు. నచ్చిన ఆశ్ర మంలో డబ్బుకట్టి ఇంటికి వచ్చి చిన్నకొ డుకుతో విషయం చెప్పారు.

''అదేమిటి నాన్నా మీకేం లోటు చేస్తు న్నామని ఆశ్రమంలో చేరుత న్నారు? కళ ఏమైనా అందా?''

''అయ్యో కళ ఏమీ అ లేదు. మాకే కొంత స్వేచ్ఛగా బతకాలని అన్పిం చింది. అన్నీ టైం ప్రకారమే అంటే కష్టంగా వు ది''

''నియమంగా భోంచె య్యడం ఆరోగ్యానికి మంచిది కదా, పిల్లలింట్లో ఉన్నప్పుడు టీవీ పెడితే వాళ్ళ చదువు పాడవు ుంది. మధ్యాహ్నం వేళల్లో మూడుగంటల మీకు నచ్చిన ప్రోగ్రాంలూ, కొంతసే పు కళకి నచ్చిన ప్రోగ్రాంలూ చూస్తే గొడవ ు తగ్గుతాయనుకు న్నాను. ఛానెల్స్ మార్చుక ుంలో విదేశాలలో హత్యలు కూడా అవుతున్నా యిట''

''మేం హత్యలు చే వాళ్ళలా కనిపిస్తు న్నామా?''

''నేను అంతమాట అన లేదు. పోనీ నా దగ్గర ఉండడం ఇష్టం లేకపోతే అన్నయ్య దగ్గర ఉండండి''

''వద్దు, మాకు ఆశ్రమ ం నచ్చింది''

ఏం చెయ్యాలో తెలియ ని శేఖర్ ఫోన్ చేసి అన్నగారిని రప్పించాడు. ంత నచ్చజెప్పినా రామ్మూర్తిగారూ, భానుమ తి మనస్సు మార్చు కోలేదు.

''డబ్బు కూడా కట్టేశాం ఇంక మనసు మార్చుకునే ప్రసక్తిలేదు'' అన్నారు.

''సరే మీకు ఎప్పుడు మళ్లీ మా దగ్గరకు రావాలనిపిస్తే అప్పుడు వచ్చెయ్యండి. ఇద్దరు కొడుకులుండి వృద్ధాశ్రమంలో ఉంటున్నారంటే మాకు చెడ్డపేరు. అందరూ కోడళ్ళని ఆడిపోసు కుంటారు''

''లోకానికి భయపడేకానీ...'' ఇంకా మాట్లాడబోతున్న భానుమతిని ప్రసాద్-''ఇంకా మాటలెందుకమ్మా! పదండి. నేనూ ఒకసారి ఆశ్రమం చూస్తాను. అక్కడ మీకు సదుపాయంగా ఉందంటే నాకు తృప్తి'' అన్నాడు.

★★★

ఆశ్రమానికి చేరుకునేసరికి సాయంత్రం ఆరుగంటలైంది. ప్రసాద్ ఆశ్రమం సెక్రటరీతో అన్ని విషయాలూ మాట్లాడాడు. రామ్మూర్తి దంపతులకి విడిగా ఒక రూం, అటాచ్డ్ బాత్రూం ఉన్నాయి. ఉదయం లేవగానే కాఫీ, ఎనిమిది గంటలకు టిఫిను, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం కాఫీ, రాత్రి భోజనం వుంటాయి. డైనింగ్ రూం విశాలంగా వుంది. హాల్లో టీవీ ఉంది. రోజూ పది న్యూస్ పేపర్స్, వార పత్రికలు తెప్పిస్తారు. చిన్న పూజగది కూడా వుంది. వారానికోసారి మెడికల్ చెకప్‌కి డాక్టర్ వస్తాడు. ఎవరికైనా ఒంట్లో బాగోలేకపోతే అప్పటి కప్పుడు డాక్టర్ని రప్పిస్తారు.

రామ్మూర్తిగారు విజయగర్వంతో కొడుకు వైపు చూశారు. ''నేను చెప్పానుగా అన్ని సదుపా యాలూ వున్నాయి. మాకేమీ బాధలేదు'' అన్నారు ధీమాగా.

ప్రసాద్ ఏం మాట్లాడలేదు.

ఆ రాత్రి రామ్మూర్తి దంపతులు హాయిగా నిద్రపోయారు.

★★★

మర్నాడు ఏడున్నరకి కానీ భానుమతి, రామ్మూర్తిగారూ నిద్రలేవలేదు. లేచి ముఖప్రక్షా ళన చేసుకుని డైనింగ్‌కి వెళ్లేసరికి ఎనిమిది యింది. అక్కడ టిఫినుకి ప్రయత్నాలు జరుగు

పాలంకి సత్య

తున్నాయి. ఆశ్రమం తాలూకు వంటవాడితో ''కాఫీ'' అంది భానుమతి.

''కాఫీ ఉదయం ఆరున్నరకే ఇస్తారు. మీరు కొత్తగా వచ్చారు. కాబట్టి రూల్సు తెలియకపోవచ్చు. ఈవేళకి ఇస్తాను. రేపటినుంచీ ఆరున్నరకే రండి''

ప్రొద్దుటే పెట్టిన కాఫీయేమో ఉప్పుగా చల్లారిపోయి వుంది. కాఫీ తాగుతుండగానే ఆశ్రమంలోని వృద్ధులంతా వచ్చి టిఫినుకి కూచున్నారు. వెజిటబుల్ సలాడ్, రెండు ఇడ్లీలు, ఒక గ్లాసు నిమ్మరసం అందరికీ సప్లై అయింది. అందరూ టిఫిన్లు తింటూ, ఆశ్రమంలో పెంచిన పిల్లలని తిట్టుకుంటూ కూచున్నారు.

కాఫీ తాగిన వెంటనే టిఫిన్ తినడం రామ్మూర్తిగారికి కష్టమైంది. ఉదయమే కాఫీ తాగుతూ పేపర్ చదవడం ఆయనకి అలవాటు. కొడుకు దగ్గర ఉన్నప్పుడు ''నాన్నా నేను ముందు పేపర్ చదువుతాను. ఆఫీసుకి వెళ్ళాలి కదా'' అని ప్రసాద్ అంటే ఆయనకి చాలా బాధకలిగింది. ఇక్కడ ఆ బాధలేదు. హాయిగా పది పేపర్లు తెప్పిస్తారు. అన్నీ చక్కగా చదువుకోవచ్చు. ఆలోచనలలో నుంచి బయటపడి రామ్మూర్తిగారు హాల్లోకి వెళ్ళేసరికి అందరూ తలో పేపరూ చూస్తున్నారు. ఆడవాళ్ళంతా టీవీ దగ్గర చేరారు.

'రేపు పెందరాళే లేవాలి' అనుకున్నారు రామ్మూర్తిగారు.

కొంతసేపటికి భానుమతి టీవీ దగ్గరనుంచి లేచి గదిలోకి వెళ్లింది. ఆమె వెనకాల రామ్మూర్తిగారూ లోపలకు వెళ్ళారు.

''ఇదెక్కడ అన్యాయమండీ, నోరున్నవాళ్ళదే రాజ్యం. ఆవిడెవర్తో కానీ, రిమోట్ కంట్రోల్ చేత్తో పట్టుకుని కూచుంది. ఆవిడ ఏ ఛానెల్ పెడితే అదే అందరూ చూడాలి''

''రేపు ఆవిడకన్నా ముందుగా టిఫిను తినేసి నువ్వే రిమోట్‌కంట్రోల్ తీసుకో''

''ఏడ్చినట్టుంది మీ సలహా. ఆ వరాబాదరా తినాలా ఏమిటి?''

పది గంటలకి రామ్మూర్తిగారికి పేపర్ దొరికింది. ఇంట్లో ఎనిమిది గంటలకే చదువుకునేవాడు. ఆఫీసుకెళ్ళే కొడుకు తనకన్నా ముందు పేపర్ చదివితే తప్పా?

మధ్యాహ్నం భోజనంలోకి దొండకాయల సాంబారూ, కాలీఫ్లవర్ కూరా చేశారు. రెండూ భానుమతికి ఇష్టం లేదు. రోజూ ఇలాగే ఉండదులే అనుకుంటూ తినడానికి ప్రయత్నించింది.

''మార్కెట్లో ఏ కూర చవగ్గా దొరికితే అదే వండుతారు. అలవాటు చేసుకోవాలి'' అన్నాడు ఆవిడ పక్కన కూర్చున్న ఆయన.

★★★

''సాయంత్రం తోటపని కంపల్సరీగా చెయ్యాలి.

''ఈ సంగతి ఇక్కడ చేరేముందు చెప్పలేదేం'' అన్నారు రామ్మూర్తిగారు.

''ఇందులో చెప్పడానికేముంది? మనిషికి వ్యాయామం అవసరం. తోటపని చేస్తే వ్యాయామమూ ఉంటుంది, మనం పండించుకున్న కూరలు మనమే తినడంలో ఆనందమూ వుంటుంది'' అన్నాడు ఆశ్రమం సెక్రటరీ.

★★★

రోజులు గడుస్తున్నాయి. రామ్మూర్తిగారూ, భానుమతి కూర్చుని మాట్లాడుకుంటూ వుంటే ఆఫీసుబాయ్ వచ్చి ''మీకు ఫోను'' అన్నాడు.

ఇద్దరూ ఆఫీసురూం వైపు నడిచారు.

ఫోను చేసింది శేఖర్.

''ఏం నాన్నా కులాసాగా ఉన్నారా? నేను ఫోన్ చేసి ఐదు నిమిషాలైంది. మీరు ఎప్పటికీ రాకపోతే కంగారుపడ్డాను'' శేఖర్ గొంతులో ఆందోళన.

''మేం కులాసాగా ఉన్నాం. బాయ్ వచ్చి ఇప్పుడే చెప్పాడు''

ఫోను వచ్చిన వెంటనే ఎందుకు పిలవలేదని భానుమతి బాయ్‌ని అడిగింది.

''లోకల్‌కాలే కదా, మీరు ఏదో ఎస్టీడీ వచ్చినట్టూ, బిల్లు పెరిగినట్టూ బాధపడిపోతారేం?'' నిర్లక్ష్యంగా జవాబిచ్చాడు ఆఫీస్ బాయ్.

రామ్మూర్తిగారు శేఖర్‌ని అతని ఆఫీసు విషయాలూ, ఇంటి విషయాలూ అడిగారు. భానుమతి కోడలు గురించీ, మనవళ్ళ గురించీ అడిగింది. ఎంతసేపు మాట్లాడినా వాళ్ళకి తృప్తిగా లేదు.

''కళ ఏం కూర వండిందిరోజు?'' అడిగింది భానుమతి.

ఆఫీసుక్లర్క్ ఫోను డిస్కనెక్ట్ చేసేసాడు. భానుమతి నిర్ఘాంతపోయింది.

''చూడండి, ఇది కామన్‌ఫోన్. ఆశ్రమంలో అందరికీ ఫోన్ అవసరం వుంటుంది. మీరే గంటలతరబడి మాట్లాడితే ఎలా?''

భానుమతీ, రామ్మూర్తిగారూ నీరసంగా తమ గదిలోకి నడిచారు. ఇద్దరి మనసుల్లో ఒక్కటే ఆలోచన మెదిలింది.

''మనం తప్పుచేశాం. దూరపుకొండలు నునుపనుకున్నాం''

ఇద్దరూ ఒకరివైపు ఒకరు చూసుకున్నారు.

''అవును భానుమతీ! ఈ ఆరు నెలలుగా ఇక్కడ ఎంతగా సర్దుకుని బతుకుతున్నాం. వాళ్ళ ఏ టైంకి ఏం పెడితే అదే తింటున్నాం. ఇంట్లో కోడలు 'ఒక్క క్షణం మామయ్యా కాఫీ ఇస్తానుండండి' అంటే ఆ అమ్మాయి మనని నిర్లక్ష్యం చేసిందనుకునే వాళ్ళం. 'నాన్నా నేను పేపరు ముందు చదువుతాను' అంటే కొడుకు అగౌరవపరిచాడనుకున్నాం. కోడలికి నలతగా ఉండి నువ్వు వంట చెయ్యాల్సి వస్తే నువ్వు ఆ అమ్మాయి కావాలని పని ఎగ్గొడుతోందనుకునేదానివి. 'నాన్నా, సాయంత్రం పిల్లల్ని కాన్వెంటు నుంచి ఇంటికి తీసుకురండి' అని కొడుకు అడిగితే డిప్యూటీ సెక్రటరీగా రిటైరయ్యాను, నేను ప్యూన్‌లా పిల్లల్ని తీసుకురావాలా అన్నాను. ఇక్కడ తోటపని చేస్తున్నాం. ఏం పెడితే అది తింటున్నాం. ఆఖరుకి మనస్సుకి తృప్తిగా ఫోన్లో మాట్లాడుకునేందుకు కూడా లేదు''

''నిజమేనండీ, మన పిల్లలు మనని నెత్తిమీద పెట్టుకుని చూసుకున్నారు. వాళ్ళకి అనుకూలంగా మనం కూడా కొంత సర్దుకుపోవాలి. కొడుకులు మనని ఏ-క్లాసు జైల్లో పడేశారనుకున్నాం కానీ కోడలికి విశ్రాంతి కావాలనీ, మనవలు బాగా చదువుకోవాలనీ, అందుకు ఇంట్లో క్రమబద్ధంగా పనులు నడవాలనీ అనుకోలేదు. ఇక్కడ డబ్బుకట్టి మరీ సర్దుకుపోతున్నాం. అక్కడ మన పిల్లలు మన నుంచి డబ్బు ఆశించనేలేదు. అయినా సర్దుకుపోలేదు. మిగతా వాళ్ళలా మనని మన పిల్లలు పట్టుకొచ్చి ఇక్కడ పడెయ్యలేదు. మనమే ఏదో సుఖపడిపోతామని వచ్చి చేరాం. ఇప్పుడు ఏం చెయ్యాలి?''

పిల్లల దగ్గరకు మళ్లీ వెళ్లిపోవాలన్న నిశ్చయానికీ, ఏ మొహం పెట్టుకుని వెడతామన్న భయానికీ మధ్య ఇద్దరి మనస్సులూ ఒకేలా ఊగిసలాడుతున్నాయి.

✪

